




మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 04 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3







## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం





భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి నరసింహ ఆదేశించారు. గురువారం రోజున సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను నిశితంగా పరిశీలించి సిబ్బంది విధి నిర్వహణ తీరును బాధితులకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో అసాంఘిక చర్యలు, అక్రమ రవాణా జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలి. పట్టణంలో కొత్త వ్యక్తుల కదలికలను నిరంతరం గమనిస్తూ ఉండాలి, పెట్రో కార్, బ్లూ కోట్స్ సిబ్బంది నిరంతరాయంగా 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో గస్తీ నిర్వహించాలి రాత్రి వేళ అనుమానితుల వేలిముద్రలు తనిఖీ చేయాలని అన్నారు. నేరాల నియంత్రణకు పట్టణంలో వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి అని సూచించారు, నిరంతరం వాహనాల తనిఖీలు చేయాలని అన్నారు.రానున్న వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలి. స్థానిక పెద్దలతో, ఉత్సవ కమిటీలతో శాంతి సమావేశాలు నిర్వహించాలి. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి కమిటీలు ముందస్తుగా అనుమతులు తీసుకు నేలా అవగాహన కల్పించాలి. రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్లపై వినాయక మండపాలు ఏర్పాటు చేయవద్దని స్పష్టం చేయాలి. పట్టణంలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు అవుతున్నాయో ముందే అంచనా వేసి, వాటికి నంబరింగ్ కేటాయించి, నిమజ్జన రూట్లను పరిశీలించాలని అన్నారు.పండుగల సందర్భంగా డీజేల వల్ల ప్రమాదాలు, మరణాలు సంభవి స్తున్నం దున డీజేల వాడకాన్ని పూర్తిగా నియం త్రించాలి. డీజే నిర్వాహకులను పిలిపించి ముంద స్తుగా బైండోవర్ చేయాలి. డీజేల వల్ల కలిగే నష్టాలపై భక్తులకు, ఉత్సవ కమిటీలకు మరియు సాధారణ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. పోలీస్ యంత్రా ంగం ఎల్లప్పుడూ ప్రజల వినతులు, ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ పారదర్శకంగా పనిచేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షిం చేది లేదని ఎస్పీ నరసింహ హెచ్చరించారు. ఈ తనిఖీలో పట్టణ సిఐ వెంకటయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎస్ఐ లు సాయిరాం, రామచ ందర్, రహిముద్దిన్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## వినాయకుడు మనకు నేర్పే పాఠాలు సైబర్ విజ్ఞానం కలిగి ఉండండి

భానుపురి /సూర్యాపేట టౌన్




గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పి నరసింహ సూచించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా జిల్లా ప్రజల్లో సైబర్ నేరాలపై మరింత అవగాహన కల్పించేందుకు "వినాయకుడు మనకు నేర్పే పాఠాలు -- సైబర్ విజ్ఞానం కలిగి ఉండండి" అనే సందేశంతో రూపొందించిన ప్రత్యేక సైబర్ అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. వినాయకుడు జ్ఞానం, వివేకానికి ప్రతీకగా నిలిచినట్లే, సైబర్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆలోచించి స్పందించడం, అనుమానాస్పద విషయాలను పరిశీలించడం, వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచడం ద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవాలని ఎస్పీ తెలిపారు.

## ధ్రువీకరణ పత్రాలు తెచ్చినవారి పేర్లను నమోదు చేయాలి



భానుపురి /పెన్ పహాడ్

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం పెనపహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమగ్ర ఓటర్ సవరణ ప్రక్రియ లో భాగంగా ఎన్యుమరేషన్‌లో మ్యాపింగ్‌కాని ఓటర్లతోపాటు వివరాలు తప్పుగా ఉన్న ఓటర్లకు సక్రమంగా నోటీసులు అందుతున్నాయా? లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు అందుకున్న వారు సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించినప్పుడే వారిని ఓటర్ లిస్టులో చేర్చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ ఐ రంజిత్ రెడ్డి, బిఎల్‌వో లు, సర్పంచ్ శోభ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇక పై వైద్యులు, సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం ఆయన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పురుషుల, మహిళల ఓ పి రూమ్ లను సందర్శించి ఔట్ పేషెంట్ రిజిస్టర్ లు పరిశీలించి, ఎంతమంది అవుట్ పేషంట్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు తదుపరి ఏఎంసి వార్డును తనిఖీ చేశారు ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్లను ఈరోజు పేషెంట్లకు వైద్య సేవ అందించు రౌండ్స్ పూర్తయ్యాయ అడిగి తెలుసుకున్నారు, పీఎంజేవై, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పేషెంట్ రిజిస్ట్రేషన్ కౌంటర్ ను, డ్రగ్స్ స్టోర్ రూమ్ ను, జనరల్ మెడిసిన్ డాక్టర్ రూమ్ ను తనిఖీ చేశారు. డయాగ్నస్టిక్ రూమ్, బ్లడ్ శాంపిల్ కౌంటర్ ను తనిఖీ చేసి ఈరోజు పేషెంట్లకు ఏమేమి పరీక్ష నిర్వహించారు, రిపోర్టు ఎలా ఉన్నవి అని రిపోర్ట్స్ పరిశీలించారు, డయాగ్నస్టిక్ కెమికల్స్ వివరాలు సిబ్బందిని అడిగితెలుసుకున్నారు తదుపరి జనరల్ వార్డును తనిఖీ చేసి పేషంట్ల వివరాలను డ్యూటీ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, అక్కడే మెడిసిన్ రియాక్షన్ వలన చికిత్స పొందుతున్న తిరుమలగిరి కి చెందిన రహీమా బేగం ను పరా మర్శించి రియాక్షన్ కు గల కారణాలను అడిగి తెలు సుకుని ఆమె కు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని ఆర్ఎం ను ఆదేశించారు. తదుపరి కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెం గ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మెడికల్ వార్డులను నిరం తరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఫీవర్ కేసులు, అడ్మిషన్లు, డిశ్చార్జ్ వివరాలను అప్‌డేట్ చేయాలని చెప్పారు. మందుల కొరత లేకుండా బఫర్‌స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు .ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, అత్యాధునిక శస్త్రచికిత్సల కోసం ఉపయోగించు మందులు, పరికరాల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చు పేద ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ వారికి మెరుగైన వైద్య సేవలు అందిం చాలని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించరాదని, దూర ప్రాంతాల నుండి వచ్చు వృద్ధులకు వికలాం గులకు



బయట వీల్ చైర్లు అందు బాటులో ఉంచాలని ఆర్ ఎం ను డ్యూటీ డాక్టర్లను ఆదేశించారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని, ఐడీ కార్డులు ధరించాలని ఆదేశించారు. కార్యక్ర మంలో డాక్టర్లు వాణి, జనార్ధన్, అనిత, శ్రీలత, ఉపేం దర్, యశ్వంత్, వినయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను సక్రమంగా అమలు చేయాలి

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి



ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని రాజీవ్ నగర్ చౌరస్తా (బర్ల పెంట బజార్) నందు 7,22,23 వార్డులకు సంబంధించి ఏర్పాటు చేసిన సమగ్ర ఓటర్ సవరణ ప్రక్రియ(SIR) సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఎన్యుమ రేషన్‌లో మ్యాపింగ్‌కాని ఓటర్లతోపాటు వివరాలు తప్పుగా ఉన్న ఓటర్లకు సక్రమంగా నోటీసులు అందుతున్నాయా? లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు అందుకున్న వారు సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించినప్పుడే వారిని ఓటర్ లిస్టులో చేర్చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాయి గౌడ్, , బి ఎల్ వో లు, జి పి ఓ విజయ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువును ఆయుధంగా చేసుకుంటే పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు





భానుపురి /పెన్పహాడ్

చదువును ఆయుధంగా చేసుకుంటే పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యం, భద్రత, మెరుగైన వసతులు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గురువారం పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలకు చేరుకున్న ఆయన వంటగది, తరగతి గదులు, విద్యాబోధన, వసతులు, విద్యార్థుల సంక్షేమం, భోజన నాణ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు

**-విద్యార్థులతో ముఖాముఖి**

కలెక్టర్ 10 వ తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థుల హాజరు శాతమును అడిగి తెలుసుకున్నారు విద్యార్థులను బాగున్నారా అని పలకరించి యూనిఫామ్, సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు, హోంవర్క్ చేస్తున్నారా అని అడిగి ఇంగ్లీష్ హోమ్ వర్క్ ను, క్లాస్ వర్క్ ను పరిశీలించారు విద్యార్థులు హోంవర్క్ క్లాస్ వరకు మంచిగా చేయుట వలన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు ఇలాగే మంచిగా చదువుకోని స్కూలుకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. భోజనం, వసతులు ఎలా ఉన్నాయని కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**-క్రమశిక్షణతోనే లక్ష్యసాధన**

చదువుతో పాటు క్రమశిక్షణ, బాధ్యత, వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి లక్ష్యాలను చేరుకునేలా ఉపాధ్యాయులు నిరంతరం మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రవీందర్ బాబు,ఉపాధ్యాయులు ఉపేందర్, నాగరాజు, రాజేశ్వరి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల ప్రకారం కాంట్రాక్టు పద్ధతిన ప్రొఫెసర్లు (ఆల్ డిపార్ట్మెంట్స్), అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేటెడ్ ప్రొఫెసర్స్, ట్యూటర్స్ నియామకాలకు సంబంధించి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియామక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అలాగే నియామక ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎలాంటి ఖాళీలు ఉండకూడదని, సంబంధిత విభాగాలకు అభ్యర్థులు రాకపోతే వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఖాళీలన్నిటిని భర్తీ చేయాలని అన్నారు. అలాగే మెడికల్ కాలేజీకి సంబంధించి ఏమైనా అత్యవసర ఇన్ఫ్రాస్ట్రక్చర్ కావలసి ఉంటే ప్రతి పాదనలు సమర్పించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ జె వి డి ఎస్ ప్రసాద్, జి జి హెచ్ సూపర్డెంట్ శ్రవణ్ కుమార్, ఆల్ డిపార్ట్మెంట్స్ హెచ్ ఓ డి స్, ఆర్ఎంవోలు పాల్గొన్నారు



# పాత ఎస్పీ కార్యాలయం పరిశీలించిన జిల్లా కలెక్టర్



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

ఇందిరమ్మ కాలనీ ఫేస్ –I ప్రాంతంలో ఉన్న పాత ఎస్పీ కార్యాలయం ను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ముందుగా కలెక్టర్ ఇండోర్ స్టేడియం, బిల్డింగ్స్, స్టోర్ రూమ్స్ పరిశీలించారు. సందర్శన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాత ఎస్పీ ఆఫీస్ ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయించి క్రికెట్ ప్రాక్టీస్ కోర్టు, బ్యాడ్మింటన్ కోర్టు ఏర్పాటుకు అలాగే మినీ స్టేడియం నకు, ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ అధికారి వెంకటరెడ్డి ని ఆదేశించారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి భవిష్యత్తును ఎంచుకోవాలి





భానుపురి/ సూర్యాపేట రూరల్

విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట మండలం దాసాయిగూడెం ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా 3 వ తరగతి క్లాసులు సందర్శించి విద్యార్థులతో ఇంగ్లీష్ చదివించారు పిల్లలు బాగా చదవటంతో కలెక్టర్ సంతోషించి సంతృప్తి వ్యక్తం చేశారు తదుపరి 2 వ తరగతి సందర్శించి విద్యార్థులతో తెలుగు పోయెమ్స్ 1వ తరగతి విద్యార్థులను రైమ్స్ చదివించి పిల్లలు బాగా చదవడంతో పిల్లలు మంచిగా ఉత్సాహంతో ఉన్నారని ఇలాగే మంచిగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బుల్లెట్ రైలు, రైల్వే కారీడార్ సాధనోద్యమం ఉధృతం చేద్దాం

భానుపురి /సూర్యాపేట టౌన్



జాతీయ రహదారికి సమాంతరంగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగస్వామ్ అవుతూ ఉద్యమాన్ని తీవ్రం చేయాలని సూర్యాపేట పట్టణ వానిజ్య వ్యాపార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు,విద్యా సంస్థల యాజమాన్యాలు, పౌర సంఘాలు,మీడియా ప్రతినిధులు సంయుక్తంగా నిర్ణయించారు . బుల్లెట్ రైలు, రైల్వే కారీడార్ సాధన పోరాట కమిటీ ఆహ్వానం మేరకు గురువారం సాయంత్రం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం లో జరిగిన సమావేశం నిర్వహించారు. లయన్స్ ఐ హాస్పటల్ ఉపాధ్యక్షులు తోట శ్యామ్ అధ్యక్షత వహించగా పలువురు మాట్లాడుతూ రైల్వే రంగంలో సూర్యాపేట మొదటి నుండి నిర్లక్ష్యం చేయబడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. సమాజ అభివృద్ధి లో ట్రాన్స్పోర్ట్ రంగం కీలకమైనది. అందులో రైల్వే పాత్ర కీలకం అని ఆ రైల్వే సాధనకోసం స్థానికశీగా ఉద్యమశీ తో బాటు ఢిల్లీ జశీతర్మాంత ర్ వద్ద దీక్ష కు సిద్ధాం కావాలని నిర్ణయించారు. పెద్దిరెడ్డి గణేష్,గండూరి శంకర్, సంకినేని గోపాల్ రావు, హరి, పగడాల ఉపేందర్, వజ్జే వీరయ్య,, శ్రీకాకోళ్ల పు రాము, పొనుగోటి నిర్మల, ఇరిగికొటేశ్వరి, బండారి రాజా, బెలీదే శ్రీను సాజీద్ ఖాన్, దూలం నగేష్, చీడేటి సత్తిరెడ్డి, విద్యాసాగర్, ఎల్ఐ సి, గంగయ్య, భవాని శ్రీనివాస్, మొరిశెట్టి కోటేశ్వర్ రావు, వెంపటిసురేష్, మాధ శాంతయ్య, ఆరుట్ల జానకిరెడ్డి, రమణచారి, మల్లు నాగార్జున్ రెడ్డి, ధర్మార్జున్, డేవిడ్ కుమార్, చల్లమల నర్సింహా,వెలుగు వనిత, భూపతి రాములు, కర్నాటి కిషన్, నాగయ్య, యాదగిరి రావు మట్టిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి స్కీం ను ఉపసంహరించుకోవాలి

భానుపురి /సూర్యాపేట టౌన్




సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని, అదేవిధంగా శక్తి స్కీం కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భాషిపంగు సునీల్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయాల వల్ల విద్యార్థులు, ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న జీఓ నంబర్ 97ను రద్దు చేయడంతో పాటు శక్తి స్కీం ను కూడా ఉపసంహరించుకోవాలని అన్నారు.ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, సంబంధిత వర్గాలతో చర్చించి తక్షణమే ఈ రెండు జీఓలపై పునఃసమీక్ష చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థుల హాసిని శృతి కావ్య శ్వేత రాజు సోనీ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విద్యారంగంలో అనేక హామీలను కుప్పిస్తూ ప్రధానంగా మేము అధికారంలోకి వస్తే ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందిస్తాం మెరుగైన ఫీజు చెల్లిస్తామని అధికారానికి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ మూడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు విద్యార్థులకు రావాల్సిన సుమారు 12వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల యొక్క విద్యా సంవత్సరం పూర్తయినాగుట తమ సర్టిఫికెట్లు తీసుకోవడానికి వెళితే యాజమాన్యాలు మీకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు బకాయిలో రాలేదు కనుక మీరు మొత్తం ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని బాహాటంగా చెప్పుతున్న కనీసం ప్రభుత్వం విడుదల చేయడం లేదు. పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు ర్యాలీలు నిరసనలు చేసినప్పటికీ కూడా విడుదల చేయకుండా విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్నాం రాష్ట్ర ప్రభుత్వంపై మండి పడ్డారు. విద్యారంగా లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేశారు. కనీసం విద్యాశాఖ కు ప్రత్యేక మంత్రిని నియమించకపోవడం వల్ల విద్యారంగంలో అనేక సమస్యలు పేరుకుపోయాయి అన్నారు. తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్న విద్యార్థుల పకాయలు విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ చేసే జీ.వో నెంబర్ 97ను చేయాలని, కార్పొరేట్ సంస్థలను, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగ పోస్టును





భర్తీచేయాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షాన పెద్ద ఎత్తున విద్యార్థి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి. జిల్లా నాయకులు సృజన, నవ్య, సంధ్య, అఖిల, వినయ్, నవీన్, పవన్, రాజు, సాయి,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సూర్యాపేట టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య







**-రూ.3.54 కోట్ల ఆస్తులు గుర్తింపు.. ఇళ్లు, ప్లాట్లు, భూములు, బంగారం స్వాధీనం**

**-సూర్యాపేటతో పాటు హైదరాబాద్‌లోని ఇళ్లు, కార్యాలయం సహా 8 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు**

భానుపురి /సూర్యాపేట క్రైమ్

ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి వి. సోమయ్యపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు గురువారం సోమయ్య నివాసం, కార్యాలయంతో పాటు ఆయన బంధువులు, సహచరులకు సంబంధించిన మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ మేరకు ఏసీబీ అధికారికంగా వివరాలు వెల్లడించింది. సోదాల్లో పలు ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇందులో సూర్యాపేట జిల్లాలో 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట, హయత్‌నగర్ పరిధిలో ఐదు నివాస ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఒక జీ౦1 భవనం, ఒక జీ౦2 భవనం, ఒక జీ౦4 భవనం, ఒక పెంట్‌హౌస్, రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నాయి. అలాగే సూర్యాపేట పరిధిలో ఎనిమిది ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ పేర్కొంది. బంగారం 709 గ్రాములు.. వెండి 1,750 గ్రాములు సోదాల్లో రూ.4,63,990 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.13 లక్షల నిల్వలు గుర్తించారు. అదేవిధంగా 709 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలు లభించాయి. వీటి విలువ సుమారు రూ.20 లక్షలుగా అంచనా వేశారు. సోమయ్యకు చెందిన రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలు కూడా గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా అధికారులు పేర్కొన్నారు. ఇంట్లోని గృహోప కరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.11 లక్షలుగా అంచనా వేశారు. రూ.49 లక్షల గోల్డ్ లోన్ బంగారాన్ని తాకట్టు పెట్టి బ్యాంకు ద్వారా సుమారు రూ.49 లక్షల రుణం పొందినట్లు ఏసీబీ గుర్తించింది. మరిన్ని ఆస్తుల వివరాలపై విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. రూ.3.54 కోట్లుగా ఆస్తుల అంచనా ఇప్పటివరకు గుర్తించిన ఆస్తులు, నగదు, బంగారం, వాహనాలు తదితరాలను కలిపి సోమయ్యకు సంబంధించిన ఆస్తుల మొత్తం విలువను రూ.3,54,36,490గా ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆదాయ వనరులతో పోలిస్తే ఆస్తుల విలువపై ఏసీబీ అధికారులు మరింత దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం సోమయ్యను హైదరాబాద్‌లోని ప్రత్యే క ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ వెల్లడించింది.

కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# కొనసాగుతున్న బుల్లెట్ ట్రైన్ ఉద్యమం

భానుపురి /సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధన కోసం జరుగుతున్న ఉద్యమం లో సామాన్యులు కూడా భాగస్వామి కావడశీ తో బుల్లెట్ ట్రైన్ తప్పకుండా వస్తుందని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద 21వ రోజు గురువారం రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. అఖిలపక్షశీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఉద్యమానికి చేయూత నిస్తూ స్వచ్ఛందంగా ఉద్యమాలలో పాల్గొంటున్న వృత్తి యువజన వ్యాపార సంఘాల కు అభినందనలు తెలిపారు. బుల్లెట్ ట్రైన్ తప్పక వస్తుందనీ ప్రజల్లో నమ్మకం ఏర్పడిందన్నారు. ఉద్యమాల తో ఏదైనా సాధించ వచ్చునని అన్నారు. ఈ దీక్షకు భారత్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్, న్యాయవాదులు సైదులు సుమతి బాలరాజు నాగరాజు సందీప్, బాలకృష్ణ, భారత్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి లతో పాటు సూర్యాపేట పట్టణ వ్యాపారస్తులు వివిధ పార్టీల నాయకులు మట్టిపల్లి సైదులు యాదగిరిరావు, వెలుగు 4వనిత జర్నలిస్టు కందుకూరి యాదగిరి,



తన్నీరు వాసు, పూల మాలలు వేసి దీక్షలను ప్రారం భించారు. 21 వ రోజు దీక్షలో.... నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సట్టు నాగయ్య, తెలంగాణ ఉద్యమకారులు ,రఫీ, తన్నీరు వాసు దేవ్ , కిరణ్, జంగం రాంబాబు, చౌడోజు హరిప్రసాద్, సట్టు మహేశ్వరి,తాడూరి పద్మ, వెలుగు వనితక్క, కొండ్రాసి ఎల్లమ్మ, రాచూరి సంధ్య, ఎర్కచెర్ల శోభ, జొన్నలగడ్డ రత్నకుమారి, దీక్షలో కూర్చున్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ లను సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి /మద్దిరాల



స్ఫూర్తి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి ఆపరేషన్ లను సద్వినియోగం చేసుకోవాలని స్ఫూర్తి క్లబ్ డిస్టిక్ చైర్మన్ పోనుగోటి నిర్మల తెలిపారు. గురువారం మద్దిరాల మండలం కుక్కడం గ్రామంలో సూర్యాపేట లయన్స్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపును ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు కంటిపై అశ్రద్ధ పెట్టకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్ఫూర్తి క్లబ్ ద్వారా సుమారుగా 1000 కంటి ఆపరేషన్ చేయనుట్లు తెలిపారు. మీ మరణాంతరం మీ శరీరం దహనం కాకుండా ఇతరులకు ఉపయోగపడే విధంగా దానం చేయాలన్నారు. ఈ క్యాంపులో 90 మంది పాల్గొనగా 19 మందికి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుకు సహకరించిన గ్రామ సర్పంచ్ భిక్షం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్ఫూర్తి క్లబ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# జయ పాఠశాలలో ఘనంగా జరిగిన కృష్ణాష్టమి వేడుకలు







భానుపురి/సూర్యాపేట టౌన్

జయ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జయ బ్లాసమ్స్ చిన్నా రులు కృష్ణుడు గోపిక వేషధా రణలతో వేడుకలకు వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టడం, కోలాటాలు, నృత్యాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యా ర్థులను, తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. కృష్ణుడు గోపిక వేషధా రణలతో వున్న చిన్నా రులచే పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. చిన్నారులు ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఈ వేడు కలలో పాఠశాల కరస్పాండెంట్ జయావేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ కామళ్ళ నవీన్ చిరస్మరణీయుడు



భానుపురి /సూర్యాపేట టౌన్

పేద ప్రజల కోసం కార్మిక హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడిన కామ్రేడ్ కామల్ల నవీన్ ఎప్పటికీ చిరస్మరణీయుడే,ఆయన ఆశించిన సమాజం కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడాలని సిపిఐ(ఏం-ఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి యం. డేవిడ్ కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేటలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు కామ్రేడ్ నవీన్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామళ్ళ నవీన్ వెలిదండ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించి కార్మిక వర్గ హక్కుల కోసం, వాళ్ళ జీతభత్యాల పెంపుదల కోసం, శ్రమజీవుల రాజ్యం కోసం తన జీవిత పోరాటాన్ని కొనసాగించటం గొప్ప విషయమని కొనియాడారు. గడ్డిపల్లి కేంద్రంగా అనేక కార్మిక పోరాటాలను నిర్వహించారని, కార్మికులను చైతన్యవంతం చేస్తూ, వర్గ స్పృహను కలిగిస్తూ సంఘం జెండా కింద నిలబడే విధంగా తన కృషిని కొనసాగించారని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్క కార్మికుడు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకే ఏంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పిడియస్యూ రాష్ట్ర కార్యదర్శి నాగ రాజు, పివైల్ జిల్లా నాయకులు పోలేబోయిన కిరణ్, దేసోజు మధు, సింహాద్రి, ఉమేష్, నర్సిరెడ్డి, ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు...